నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం
15 అక్టోబర్ 2025 పేజీలు : 08

## షాదీ మంజిల్‌లో ఏర్పాట్లు పరిశీలన



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 42వ డివిజన్ కోటమిట్ట ప్రాంతంలోని షాది మంజీల్ ప్రాంగణాన్ని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తో కలిసి మంగళ వారం సందర్శించారు. షాదీ మంజీల్‌లో వివాహాలు, వేడుకలు జరుపుకునేందుకు ప్రజలకు అందుతున్న వసతులను పరిశీలించారు. వివాహ వేడుకల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యం

నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా రాత్రిపూట వాహనాల తనిఖీని తీవ్రతరం చేసి రౌడీయిజం, దౌర్జన్యాలు, దోపిడీ, దొంగతనాల నిర్మూలించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయుటకు నాకాబంధీ నిర్వహించాలని నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశించారు. అందులో భాగంగా సోమవారం రాత్రి 11 నుండి మంగళవారం రాత్రి 1 వరకు నెల్లూరు టౌన్ పరిధిలోని అన్ని ప్రధాన కూడళ్ళు, హైవే ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో నాకాబంది నిర్వహించి విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టగా, ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం, నాలుగుకళ్ళ మండపం వద్ద, నెల్లూరు బ్యారేజ్, మెడికల్ హాస్పిటల్, బుజబుజ నెల్లూరు, అయ్యప్ప గుడి సెంటర్, కరెంట్ ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్, వి ఆర్ సి తదితర ప్రాంతంలో వాహనాల తనిఖీని స్వయంగా ఆమె పరిశీలించి అక్కడున్న అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసు అధికారులు 52 ప్రదేశాలలో 1580 వాహనాలు తనిఖీ చేసి ఓపెన్ డ్రింకింగ్‌పై 52 మందిపై 52 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ 15 మందిపై 17 కేసులు, మూడు వాహనాలు సీజ్ చేసి, ఎంవి యాక్ట్ 179 కేసులు నమోదు చేసి రూ.8795 అపరాధ రుసుం విధించామని తెలియజేశారు. అంతేకాకుండా రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల

-మిగతా 2లో



## టెక్ ఫెస్ట్‌లో మెరిసిన నెల్లూరు విద్యార్థులు

నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

విజ్ఞాన సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన టెక్ ఫెస్ట్‌లో గాయత్రి విద్యా పరిషత్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ ఫార్ ఉమెన్ విశాఖపట్నం, ఈసీఈ రెండవ సంవత్సర విద్యార్థినులు నెల్లూరుకు చెందిన వల్లూరు ఎస్‌వి జి.తీక్షణ, ఎం.వర్షిణి, వీజే ఎస్ బిందు, ఎస్.కావ్యలు సంయుక్తంగా సమర్పించిన పరిశోధన పత్రం 'అండర్ వాటర్ కమ్యూనికేషన్ యుజింగ్ లైఫై'ను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ పరిశోధన పత్రం ఇంటర్ నేషనల్ జర్నల్ ఐజేఐ ఆర్‌టి వాల్యూమ్ 12, ఇష్యూ 5 అక్టోబర్ 25న ప్రచురించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్‌కే గోస్వామి, ఈసీఈ హెడ్‌అఫ్ డిపార్ట్మెంట్ పి.మురళి కృష్ణ ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

### రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు
## కోటి సంతకాల సేకరణ

- 45 రోజులపాటు సేకరించి.. ఆ తర్వాత రాష్ట్ర గవర్నర్‌కు అందజేత
- వైసీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం
- కలివేలపాలెం, పెనుబర్తిలో రచ్చబండ కార్యక్రమం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :

రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి ఆ తర్వాత నవంబర్ 22వ తేదీన రాష్ట్ర గవర్నర్‌ను కలిసి అందజేస్తామని వైఎస్ఆర్‌సీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా మంగళవారం రూరల్ నియోజకవర్గంలోని కలివేలపాలెం, పెనుబర్తి గ్రామంలలో ఆనం ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు రూరల్ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి సేకరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం

-మిగతా 2లో

# ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే మంత్రి నారాయణ లక్ష్యం

- 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ
- 47వ డివిజన్‌లో 'నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్' వైద్య శిబిరం ఏర్పాటు
- రూ.3 కోట్ల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక వైద్య పరికరాలతో ఆన్ వీల్స్ మెడికల్ వాహనం
- వైద్య శిబిరం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన స్థానికులు
- నిరుపేదలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో సౌలభ్యంగా ఉంటాయన్న స్థానికులు





**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పర్యవేక్షణలో నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ వైద్య శిబిరాలు కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టడం సంతోషదాయకమని నెల్లూరు 47 వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ అన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్ కుక్కల గుంట మహాలక్ష్మి గుడి సెంటర్ వద్ద నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించా రు. ఈ కార్యక్రమాన్ని నారాయణ హాస్పిటల్స్ ఆన్ వీల్స్ పిఆర్ఓ నరసింహారెడ్డిని సంప్రదించి, 47వ డివిజన్ కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు వైద్యుల వద్ద సలహాలు తీసుకున్నారు. వైద్యులు ఉచితంగా షుగర్, బీపీ, స్కానింగ్, ఈసీజీ, కంటి పరీక్షలు వంటి పలు సేవలను అందించారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకు న్నారు. ఈ సందర్భంగా 47వ డివిజన్ కార్పొరే టర్ పొట్లూరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సౌకర్యం కోసం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నగరంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మూడు కోట్ల రూపా యల విలువచేసే అత్యధిక వైద్య పరికరాలతో కూడిన ఆన్ వీల్స్ మెడికల్ వాహ నాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా నగరంలోని అన్ని డివిజన్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి వైద్య శిబిరాలు తరచుగా ఏర్పాటు చేయడమే మంత్రి నారాయణ లక్ష్యన్నారు. నారాయణ హాస్పిటల్ బృందానికి, రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. ప్రజా రోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్ని డివిజన్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేస్తా యన్నారు. 47వ డివిజన్ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో 47వ డివిజన్ ప్రెసిడెంట్ ఈ.చంగయ్య, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, కె.రాజా, సెక్రటరీ దువ్వూరు నరేంద్ర, సిహెచ్. గిరిధర్, అల్లంపాటి వెంకటరమణ, దండపాణి సురేష్, బిఎల్ఎ పిల్ల ప్రసాద్, జహూర్ అహ్మద్, కె.రాధాకృష్ణ, కల్యాణ్, ప్రసాద్, ముని కుమార్, జయశంకర్, ఆర్వి గిరి, రవి సింగ్, చంద్ర, సలీం, మెడ శీను, ఏఎంసి డైరెక్టర్ బాబు, యం.చంద్ర, చైతన్య సుమలత, సునీత, మహంకాళి సురేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు, మహిళా టీమ్ సభ్యులు, స్థానిక ప్రజలు, నారాయణ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని పోస్టల్ డిపార్ట్మెంట్లో దీర్ఘకాలంగా సేవలందించి హెడ్ పోస్ట్ మాస్టర్‌గా రిటైర్ అయిన బోగిరి ప్రభాకర్ రావు వారి ధర్మపత్ని బోగిరి సర్వజనమ్మ 78వ జయంతి సందర్భంగా మంగళవారం కావలి మండలం ఆముదాలదిన్నె గిరిజన కాలనీలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే స్వీట్స్ ఫ్రూట్స్ తదితర వస్తువులను అందించారు. కార్యక్రమంలో బోగిరి సరోజినమ్మ వారి కుమారుడు బోగిరి మోజెస్ పాల్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల పుట్టినరోజున హంగులు ఆర్భాటాలకు పోకుండా ఇలా నిరుపేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో వారికి సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో మద్దురుపాడు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, న్యాయవాది ఐ.ప్రసాద్, ఎం.మాలకొండ రెడ్డి పాల్గొన్నారు.

## 18 గ్రామల సర్పంచులకు, కార్యదర్శులకు ఓఎస్ఆర్ అవగాహన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నెల్లూరు రూరల్ మండల అధ్యక్షుడు బి.విజయ్ కుమార్, మండలపరిషత్ అభివృద్ధి అధికారి యంవి రమణమ్మ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని 18 గ్రామాల సర్పంచులకు, పంచాయతీ అధికారులకు సొంత ఆర్థిక వనరులు ఏ విధంగా సమకూర్చు కోవాలి.. వాటిని ఏవిధంగా ఖర్చు చేయాలని విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధి కారి వి.శైలేంద్ర కుమార్, మండల స్థాయి అధికారులు, 18 పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు : సీఐ సాంబశివరావు



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ ఆరవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో టపాసాల దుకాణాలు నిబంధనలకు వ్యతిరేకంగా షాపులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆరో పట్టణ సీఐ సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. బాణసంచా దుకాణాల ఏర్పాటులో నిర్దేశించిన నిబంధనాలను కచ్చితంగా పాటించాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా దుకాణాలు ఏర్పాటు చేస్తే వారి మీద కేసులు కూడా నమోదు చేస్తామని, టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసేటప్పుడు దానికి సంబంధించి నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు

## కోటి సంతకాల సేకరణ



(మొదటి పేజీ తరువాయి)

అరుణమ్మ పాల్గొన్నారు. అనంతరం ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు 8 వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యేటువంటి పరిస్థితుల్లో 3 వేల కోట్ల రూపాయలతో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను శంకుస్థాపన చేశారన్నారు. అందులో 5 మెడికల్ కళాశాలల్లో పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరిగిందని, ఒక మెడికల్ కళాశాల అధ్యాపకుల నియమించకపోవడం వలన ప్రారంభం కాలేదన్నారు. మిగిలిన 11 మెడికల్ కళాశాలలో వివిధ దశల్లో నిర్మాణం జరుగుతూ ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం ఈ 17 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం చాలా దారుణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ మండలం కలివేలపాలెం, పెనుబర్తి గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలు

## అడ్డుకట్ట వేయడమే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి)

చర్యలపై నిఘా తీవ్రతరం చేయాలని, అర్ధరాత్రి వేళల్లో ప్రత్యేకంగా టౌన్ పరిధిలో రౌడీయిజం, దౌర్జన్యాలను నిర్మూలనకు వాహనాల తనిఖీ చేపట్టి సమగ్ర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లా ప్రజలకు భద్రత భరోసా పెంపొందించడం, రాత్రి సమయాల్లో రోడ్లపై శాంతి భద్రతలు నెలకొల్పడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ వివరించారు. రాత్రి 10 గంటల తర్వాత ప్రధాన రోడ్లు, హైవేలపై రౌడీషీటర్లు కానీ, ఎవరైనా వీధుల్లో సమూహంగా తిరిగినా.. అనుమానాస్పదంగా ప్రవర్తించినా.. తనిఖీలలో అనుమతి లేని ఆయుధాలు, కత్తులు, గంజాయి, అనుమతి లేని మద్యం, వస్తువులను గుర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని, ప్రజలు సురక్షితంగా, శాంతియుతంగా నిద్రించేలా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, రాత్రి వేళల్లో తిరుగుతున్న ప్రజలను భయభ్రాంతులను చేసే రౌడీలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో నేర ప్రవృత్తి గల ప్రాంతాలపై ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా నిఘా నిర్వహించడం జరుగుతుందని క్రైమ్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తూ ఓపెన్ డ్రింకింగ్ పేకాట గంజాయి సేవించే వ్యాపారాలను అరికట్టుట, ఈవ్‌టీజింగ్, చైన్‌స్నాచింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా సరిహద్దుల్లో అంతర్ జిల్లాల నేరాలను నియంత్రించడానికి అన్ని ప్రధాన రోడ్ల మీదుగా చెక్‌పోస్టుల ద్వారా నిఘాను పటిష్టం చేయుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు, సరిహద్దు ప్రాంతాలలో ఇప్పటికే ఉన్న చెక్‌పోస్టుల సామర్థ్యాన్ని పెంపొందించడం, అవసరమైన ప్రాంతాలలో కొత్తగా మొబైల్ చెక్‌పోస్టు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు, అంతర్ జిల్లా పోలీసుల సమన్వయంతో నిరంతరం సమాచారం మార్పిడి, జిల్లా సరిహద్దుల్లో పటిష్టమైన తనిఖీలు ఏర్పాటు, అక్రమ రవాణా నియంత్రణ, నేరస్తుల గుర్తింపుకు సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.

# అంతర్జాతీయ బాలిక దినోత్సవ అవగాహన సదస్సు




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలికలకు అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎన్.హరిప్రసాద్ అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 11వ తేదీన జరుపుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలికా సంరక్షణ, లింగ సమానత్వం, భేటీ బచావో బేటి పడావో మొదలగు, అంశాలపై బాలికలకు అవగాహన కల్పిస్తూ, గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని అందుకు ప్రోత్సహించిన వారికి, నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి జరిమానా, జైలు శిక్ష పడుతుందని అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో శక్తివంతులు అయితేనే దేశం పురోగతి సాధిస్తుందని అవగాహనకలిగించారు. అనంతరం బాలికలు అందరితో నినాదాలు పలికిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ కే.వింధ్యావళి, ఉపాధ్యాయులు సిహెచ్ విజయలక్ష్మి, సిహెచ్ దయాకర్,హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి, ఆరోగ్య కార్యకర్తలు వాసుదేవరావు, కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు సుజాత, మానస తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, జగ్జీవన్ రామ్ భవనం కోసం ఎమ్మెల్యేకి వినతి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో మంగళవారం వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవనం కొరకు మంగళవారం ఎమ్మెల్యే కురుమల రామకృష్ణకు విన్నతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మండల జడ్పిటిసి చిత్తలూరు పోలయ్య మాట్లాడుతూ.. పాత గవర్నమెంట్ హాస్పిటల్ భవనం నిరుపయోగంగా ఉందని ఆ యొక్క భవనంను అంబేద్కర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనంగా ఉపయోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మండల ఎంఆర్పిఎస్ ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్ నాయకులు వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుకుండ్ల రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పరిగణలోకి తీసుకొని పరిశీలించి తెలియజేస్తామని ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్పి నాయకులు తెలిపారు.

# ఎంఈఓని కలిసిన నూతన ఉపాధ్యాయులు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన ఉపాధ్యాయులు మంగళవారం ఎంఈఓ పి రమేష్, మధుసూదన్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ 2025 పోస్టులు నియామకాలలో వింజమూరు మండలానికి 15 మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కేటాయించబడ్డారని అందులో ఆర్ కె ఉన్నత పాఠశాలకు ఐదు మంది వింజమూరు బాలుర ఉన్నత పాఠశాలకు 5 మంది గుండెమడగల ఉన్నతపాఠశాలకు ఇద్దరూ కాటేపల్లె ఉన్నత పాఠశాలకు ఒకరు గుండె మడగల ప్రాథమిక పాఠశాలకు ఒకరు వింజమూరు బాలికోనత పాఠశాలకు ఒకరు గుండె మండలం మోడల్ ప్రైమరీ స్కూలుకు ఒకరు వంతున కేటాయించబడ్డారని తెలిపారు నూతనంగా విధులు చేపట్టిన ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విద్యార్థుల భవిష్యత్తుతే లక్ష్యంగా వారికి బంగరు బాట వేయాలని ఆ విధంగా మీరు బోధన చేయాలని ఆయన ఆ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది జలీలు మౌనిక శ్రీహరి తదితరులు ఉన్నారు.

# ఓఎస్ఆర్ పై శిక్షణ కార్యక్రమం




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జేఎస్ పేటలోని ఎంపీడీవో కార్యాలయంలో ఓఎస్ఆర్ (సొంత ఆదాయం వనరులు శిక్షణ) కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు ఓఎస్ఆర్ పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీలో ఏ విధంగా ఆదాయ వనరుల సమకూర్చ వచ్చును, పన్నులు పన్నేతరములు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి ఎంపీడీవో ప్రసన్నకుమారి, డిప్యూటీ ఎంపీడీవో మునిరత్నం, సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి అరెస్టు, నగదు స్వాధీనం



**కావలి మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేశ్వరరావు ఆదేశాల మేరకు రూరల్ ఎస్ఐ బాజీ బాబు, తన సిబ్బందితో కలిసి మంగళవారం కావలి ముసునూరు సమీపంలోని ఖాళీ ప్రదేశాలలో పేకాట ఆడుతున్న వారిని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరి అదుపులో 9 మంది ఉన్నారు వారి వద్ద నుండి 18,400 నగదును స్వాధీనం చేసుకుని అనంతరం వారిపై కేసు నమోదు చేశారు. గ్రామాల్లో పేకాట, కోడి పందాలు, లేదా గంజాయి ఎకరాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ బాజీ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఆమెని చిరువెళ్లలో చెరువు వేలంపాట

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం ఆమెని చిరువెల్ల గ్రామంలో బుధవారం చెరువు వేలంపాట మధ్యాహ్నం 3గంటలకు జరుగునున్నట్లు పంచాయతీ కార్యదర్శి నరసింహులు మంగళవారం తెలిపారు. చెరువు వేలంపాటలో పాల్గొనేవారు రెండు లక్షల 25వేల రూపాయలు చెల్లించి పాల్గొనాలని తెలిపారు. మత్స్య సంపద పట్టుకొనుటకు రెండు లక్షల 50వేల రూపాయలు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

## టపాసులు ఆరు మంది మాత్రమే విక్రయాలు చేయాలి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తాత్కాలిక లైసెన్స్ పొందిన 6 మంది వ్యాపారస్తులు మాత్రమే దీపావళి పండుగ నాడు టపాసులు విక్రయాలు చేసుకోవాలని మిగిలిన ఎవరు కూడా అమ్మకాలు చేయకూడదని కృష్ణపట్నం సర్కిల్ సీఐ రవి నాయక్ వెల్లడించారు. మంగళవారం ఆయన సర్కిల్ కార్యాలయంలో కృష్ణపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జేపీ శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఎటువంటి అనుమతులు లేకుండా టపాసులు అమ్మకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాత్కాలిక లైసెన్స్ దారులు ఏర్పాటు చేసే దుకాణాల వద్ద అగ్నిమాపక శాఖ నిబంధనల పాటిస్తూ నీళ్లు, మట్టి సిద్ధంగా ఉంచుకోవాలని సర్కిల్ సీఐ తెలియజేశారు. రిజిస్టర్ ప్రకారం మాత్రమే దుకాణంలో స్టాక్ ఉండాలని అంతకుమించి ఉంటే చర్యలు తప్పమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికా దినోత్సవ అవగాహన ర్యాలీ




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యఆరోగ్య సిబ్బంది మంగళవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీలతో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీహెచ్వో శివకుమారి, హెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లల అవశ్యకతను ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆడపిల్ల చదుకున్నప్పుడే వారి ఇంటితోపాటు సమాజాభివృద్ధి చెందుతుందన్నారు. ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నయ్య, భోగ్యం వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో మంగళవారం వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో జిఎస్టి 2.0 సంస్కరణలు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సైదాపురం బస్టాండ్ సెంటర్ నుండి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలో పై - సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్‌పై మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాత్రమే సాధ్యపడుతుందని, రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలను మన రాష్ట్రానికి తీసుకురావడం జరుగుతుందని ప్రతి పేద వాడిని దృష్టిలో



ఉంచుకొని జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌లో భాగంగా ప్రతి వస్తువుపై జిఎస్టి కాస్ట్ తగ్గిందని ఈ యొక్క ప్రతిఫలం ఎన్డీఏ కూటమీది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ఎంవి మోహన్ రావు, తహసిల్దార్ సుభద్ర, మండల జడ్పిటిసి చిత్తలూరు పోలయ్య,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ఎస్ నాయుడు మండల నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, సొసైటీ అధ్యక్షులు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మండల నాయకులు దిలీప్ నాయుడు, వరద బండి వెంకటేశ్వర్లు రెడ్డి, కర్ణం శ్రీనివాసులు నాయుడు, మేకల కృష్ణ నాయుడు, నయారా పెట్రోల్ బంక్ వెంకటేశ్వర్లు నాయుడు, వరిగొండ సురేంద్ర, ఇదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రోగాలు బయటపడకముందే ఏఐ చికిత్స చేస్తుంది



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 2050 నాటికి మన జీవితం ఇపుడు ఊహించలేనంతగా మారి పోతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోట్స్, గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీస్ ఇవన్నీ మన దైనందిన జీవితంలో భాగం అవుతాయి, అని చిలక డిజి టల్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ చిలకా

- **మానవుని జీవనకాలం 150 ఏళ్లు !**
- **రోబో డాక్టర్లు, డీఎన్ఏ ట్రీట్‌మెంట్**
- **150 ఏళ్లు బ్రతకడం ఇక కల కాదు!**

ప్రవీణ్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. ఏఐ, రోబోట్స్ మన స్నేహితుల్లా మారతాయి, ఇంట్లో పనులు చేసే రోబో మేడ్స్, ఆఫీస్‌లో సహాయక ఏఐ అసిస్టెంట్లు, పిల్లలకు పాఠాలు చెప్పే డిజిటల్ టీచర్లు, ఇవన్నీ సాధారణ దృశ్యాలవు తాయి. మన జీవితం మరింత సులభం, స్మార్ట్‌గా మారుతుంది' అని చెప్పారు. 2050లో రైతులు మట్టిని తాకకుండానే పంటలు పెంచగలుగు తారు. సెన్సర్ టెక్నాలజీ, డ్రోన్ ఇరిగేషన్, ఏఐ ఆధారిత వాతావరణ అంచనాలతో వ్యవసాయం పూర్తిగా డిజిటల్‌గా మారుతుంది. ప్రతి గింజను టెక్నాలజీ కాపాడే రోజులు రానున్నాయి. భవిష్యత్ స్కూల్స్‌లో విద్యార్థులు బోర్డుపై కాకుండా వర్చువల్ రియాలిటీ గ్లాస్‌లతో నేర్చుకుంటారు. హైదరాబాద్, టోక్యో, లండన్ విద్యార్థులు ఒకే క్లాస్‌రూమ్‌లో కలసి చదివే అవకాశం ఉంటుంది. ఇది సరిహద్దులు లేని విద్యా యుగం అవుతుంది. రోగాలు బయటపడకముందే ఏఐ వాటిని గుర్తిస్తుంది. డీఎన్ఏ ఆధారంగా ప్రతి వ్యక్తికి ప్రత్యేక చికిత్స అందుతుంది. ఆపరేషన్లు రోబోట్స్ చేస్తాయి, వైద్యులు కేవలం మానిటరింగ్ మాత్రమే చేస్తారు. భవిష్యత్తులో మానవుని జీవన కాలం 150 సంవత్సరాల వరకు పెరిగే అవకాశం ఉంది.గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీస్ భవిష్యత్తులో ఇంధనం సోలార్, విండ్, హైడ్రోజన్ రూపంలో వస్తుంది. ప్రతి ఇల్లు ఒక చిన్న పవర్ స్టేషన్‌లా మారుతుంది. ట్రాఫిక్ లేకుండా ఏఐ నియంత్రిత వాహనాలు, కాలుష్యం లేని సిటీలు మన పిల్లల భవిష్యత్తు. భారత టెక్ మేధస్సు ప్రపంచ భవిష్యత్తుని నడిపిస్తుంది. స్వదేశీ ఆవిష్కరణలతో భారతదేశం ప్రపంచానికి మార్గదర్శి అవుతుంది' అని ప్రవీణ్ అని తెలిపారు.

# 18న తిరుపతిలో ధన్వంతర మహర్షి జయంతి వేడుకలు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తరతరాల నుంచి భారతదేశంలో వైద్యంకు ఆదిగురు అయినటు వంటి ధన్వంతరి మహర్షి జయంతిని పురస్కరిం చుకొని ఈనెల 18వ తేదీన కలియుగ ప్రత్యక్ష దైవం అయిన వెంకటేశ్వరస్వామి సన్నిధి అయినా తిరుపతి నగరం నందు వారి జయంతిని జరుపు టకు నిశ్చయించారు. ఈ యొక్క కార్యక్రమంకు ధన్వంతరి మహర్షి వారసులైనటువంటి నాయి బ్రాహ్మణులతో సమావేశం జరుపుటకు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నిర్ణయించింది, అందుకొరకు తిరుపతి జిల్లా పరిసర ప్రాంతా ల్లోని నాయి బ్రాహ్మణులందరును ఆ యొక్క కార్యక్రమాలకు ఆహ్వానించుట కొరకు నెల్లూరు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో



పత్రిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ గోపి శ్రీనివాస్ నెల్లూరు జిల్లాలోని నాయి బ్రాహ్మణులు అందరినీ ఆ యొక్క సమావేశంకు ఆహ్వానం పలుకుటకు నెల్లూరు వచ్చిన సందర్భంగా వారితో జిల్లాలోని నాయి బ్రాహ్మణుల ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీధర్ రెడ్డి, బీజేపీ నాయకులు, నాయి బ్రాహ్మణుల నాయకులు పాల్గొన్నారు.

## రేవూరులో ఘనంగా బాలికల దినోత్సవం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రేవూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఐసీడీఎస్ పద్మావతి హాజరయ్యారు. సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ.. బాలికలు చదువులో ముందుండి అనేక అత్యనత శిఖరాలకు అధిరోహిస్తున్నారు. బాలికల జీవితాల్లో మార్పు రావాలంటే కేవలం చదువు ఒక్కటే అని అన్నారు. నేటి ఈ టెక్నాలజీ కాలంలో ఆడపిల్లలు చాలా జాగ్రతగా ఉండాలని అన్నారు. ఆడ పిల్లలే ఇంటికి అందం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ అలంపాటి వెంకటేశ్వర్లు రెడ్డి, పీటీ టీచర్ గౌరు రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ కాకురూ నాగమణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలు ఆర్థిక వనరులను పెంపొందించుకోవాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధికి సొంత ఆర్థిక వనరులను పెంపొందిం చుకోవాలని ఎంపీడీవో బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో సర్పంచులు పంచాయతీ కార్యద ర్శులకు నిర్వహించిన పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ శిక్షణలో పాల్గొని మాట్లాడారు. పంచాయతీలకు సంబంధించిన అన్ని రకాల పన్నులను సకాలంలో వసూలు చేసిఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. పంచాయతీల్లో భవన నిర్మాణాలకు నిర్మాణదారులు అనుమ తులు తీసుకునేలా సర్పంచ్ లు,కార్యదర్శులు ప్రోత్సహించాల న్నారు. పంచాయతీల్లో దుకా ణాలకు సంబంధించి కూడా పన్నులు వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ పద్మజ రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

▶ **కరపత్రాలు పంచిపెట్టిన టీడీపీ అధ్యక్షుడు నీలం**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రవేశం పార్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించింది. ఆ పార్టీ మండల అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులకు కరపత్రాలు పంచిపెట్టారు. ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగిన ప్రయోజనాల గురించి తెలియజేస్తూ కరపత్రాలు ఇచ్చారు. ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బోలి గర్ల శ్రీనివాస్ యాదవ్, దండు శ్రీనివాసులు, కృష్ణపట్నం ఆలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పక్కా గృహాల నిర్మాణాల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి జగనన్న లేఔట్ లో నిర్మించిన బేస్ మట్టాలు, నిర్మిస్తున్న పక్కా గృహాలను మంగళ వారం ఇన్‌చార్జ్ హౌసింగ్ డిఈ పీరాన్, ఏపీఓ అజాం ఖాన్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లే అవుట్‌లో నిర్మాణం చేపట్టిన వారికి ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పని దినాలు అందుతు న్నాయా లేదా అనే అంశంపై పరిశీలిం చడం జరిగిందన్నారు. 90 రోజుల పని దినాలు కల్పించడంలో వెనుక బడి ఉన్నామన్నారు. వాస్తవంగా నిర్మాణాలు చేపట్టిన వారిని గుర్తించి వారికి 90రోజుల పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. వీరి వెంట ఇన్‌చార్జ్ ఏఈ షరీఫ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, ఇంజనీ రింగ్ సహాయకులు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం



## గేదె మృతి.. ప్రాణాపాయస్థితిలో యువకుడు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్ కు గురై గేదె మృతి చెందగా, యువకుడు కరెంటు షాక్‌కు గురై ప్రాణాపాయస్థితిలో ఉన్నాడు. ఈ సంఘటన తొమ్మిదవ మైలు సెంటర్లోని వీరాంజనేయ డైరీ సమీప పొలాలలో జరిగింది. వివరాల్లోకి వెళితే పాలకీర్తి సులోచన ప్రభుదాసుల కుటుంబం రెక్క ఆడితే కానీ డొక్కాడని కుటుంబం. వీరు పాడి పశువులను నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. తమకున్న గేదెలను మేపుకుని వచ్చిన పాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో సులోచన సోమవారం గేదెలను మేత కోసం వీరాంజనేయ డైరీ సమీపంలోని పొలాలకు తోలుకెళ్లింది. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ వైరు తగిలి గేదె విద్యుత్ షాక్‌కు గురై ఒక్కసారిగా పడిపోయింది. ఈ ఘటనను చూసిన సులోచన గేదె పడిపోయిందని కేకలు వేసింది.కేకలు విన్న వీరాంజనేయ పాల ఫ్యాక్టరీలో పని చేస్తున్న మూగ యువకుడు రాగి సిద్ధార్థ రెడ్డి పరిగెత్తుకుంటూ వచ్చి, గేదేను కాపాడే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై, ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. హుటాహుటిన సిద్దార్థ్ రెడ్డిని స్కూటర్ మీద కావలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. చనిపోయిన గేదె 5నెలల చూడిదనీ, ఇప్పటికీ రోజుకు 5లీటర్ల పాలు ఇస్తుందని, గేదెను ఇటీవల రూ. 1.50లక్షల రూపాయలకు అడిగారని, అమ్మలేదని సులోచన చెప్పారు. గేదె మృతితో జీవనాధారం కోల్పోయామని, విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించాలనీ సులోచన దంపతులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. జలదంకి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో ట్రంకు రోడ్లో తహసిల్దార్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో స్టీలు, సిమెంట్‌పై డీలర్లకు, బిల్డర్, మేస్త్రులకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై క్షుణ్ణంగా అవగాహన సదస్సును కావలి సెల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ వరప్రసాదరావు అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడు తూ.. కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న జీఎస్టీల శాతాన్ని తగ్గించి ప్రస్తుతం మధ్య తర గతి కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా ఈ జీఎస్టీ వల్ల ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం దేశంలో మొత్తం మీద రెండే రెండు జీఎస్టీలు ఒకటి 18శాతం రెండోది 5శాతం వీటి వలన మధ్యతరగతి కుటుంబాలకి అనేకమైన ప్రయోజనాలు చేకూర్తున్నట్లు వారు తెలిపారు. జీఎస్టీ తగ్గించక ముందు ఐరన్, సిమెంట్ మీద ఏ విధంగా ఉంది, జీఎస్టీ తగ్గిన తర్వాత భవనాలు నిర్మించే యజమానులకు, మేస్త్రులకు, కాంట్రాక్టర్ కానీ ఏ విధంగా ఉపయోగపడు తుందోనని క్షుణ్ణంగా ఆ జీఎస్టీల గురించి వివరించారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా మారిన జీఎస్టీ డీలర్లు మీ దగ్గరకు వచ్చిన ఖాతాదారులకు వివరించి తెలియ చేయాలని, ఈ అవగాహన కార్యక్రమంలో డీలర్లకు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న తగ్గింపు జీఎస్టీని ఎక్కడైనా పొరపాట్లు జరిగిన అధికారులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సిమెంటు, ఐరన్ డీలర్లు, ప్రజలు, భవన నిర్మాణ యజమానులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# మోడల్ వార్డులను పరిశీలించిన నెల్లూరు కార్పొరేషన్ బృందం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పురపాలక సంఘ ఆధ్వర్యంలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది మంగళవారం పర్యవేక్షించారు. ముఖ్యంగా చెత్త నుండి ఎరువు తయారుచేసే విండో కంపోస్ట్ తయారీ విధానాన్ని వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పట్టణం లోనే మోడల్ వాట్స్ 39ని పర్యవేక్షించారు. కావలి మున్సిపాలిటీ చెత్త సేకరించి పెట్టె ప్రాంతాలను మరియు చెత్త వేసే కాళీ ప్రదేశాలుగా ఉన్న (బ్లాక్ స్పాట్స్)ను తులసి వనాలుగా మార్చి గ్రీన్ స్పాట్స్ గా మార్చిన విధానాన్ని నెల్లూరు కార్పొరేషన్ సిబ్బంది పర్యవేక్షించి, అనంతరం అభినందించారు. కావలి పురపాలక సంఘం చేపడుతున్న పారిశుద్ధి కార్యక్రమాలు ఆదర్శనీయమని వారు ప్రశంసించారు. అనంతరం ప్రాంతీయ సంచాలకుల పురపాలక పరిపాలన శాఖ గుంటూరు హరికృష్ణ కావలి మున్సిపల్ కమిషనర్ జి .శ్రావణ్ కుమార్ వారు మాట్లాడుతూ, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పట్టణ ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని లక్ష్యంతో ముందుకు పోవాలని సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి బషీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన వెటర్నరీ డాక్టర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో పశు వైద్యాధికారి డాక్టర్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో 5 రోజులు పాటు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా స్థానిక మద్రాస్ బస్టాండ్, ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్, ఫతే ఖాన్ పేట, పరమేశ్వరి నగర్ ప్రాంతాలలో రోడ్లపై సంచరిస్తున్న 15 పశువులను స్పెషల్ డ్రైవ్ ద్వారా పట్టుకొని కల్లూరుపల్లి గోశాలకు మంగళవారం తరలించారు. అదేవిధంగా స్థానిక పుత్త ఎస్టేట్ ప్రాంతంలో స్థానికులను ఇబ్బంది పెడుతున్న 22 కోతులను పట్టుకొని జిల్లా సరిహద్దు సమీపంలోని బద్వేలు అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు, స్థానిక నీలగిరి సంఘం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రాంతాలలో సంచరిస్తున్న 12 కుక్కలను పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోని ఏబీసీ సెంటర్‌కు తరలించినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ మదన్ మోహన్ తెలియజేశారు.

## బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల ప్రకారం ఉదయగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాణాసంచా వ్యాపారస్తులు పోలీస్, రెవిన్యూ, అగ్నిమాపక శాఖల అనుమతులు పొందిన తర్వాతే బాణాసంచా విక్రయాలు చేపట్టాలని ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు పొందిన షాపులు జనసంచారం తక్కువగా ఉండే విశాలమైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలి. అగ్ని 'ప్రమాదాలు నివారించేందుకు ప్రతి దుకాణం వద్ద నీటి డ్రమ్ములు, పొడి ఇసుక, అగ్నిమాపక పరికరాలు ఉంచుకోవలెను. అనుమతులు లేకుండా బాణాసంచ విక్రయించిన, నిల్వచేసిన, తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును ఉదయగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా బాణాసంచా విక్రయాలు అక్రమంగా తయారు చేసిన లేదా నిల్వచేసిన వారిని గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకోబడును. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచూతామన్నారు.

## కౌలు రైతు సమస్యలను పరిష్కరించాలి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతన కౌలు రైతు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. హామీని ఇంతవరకు నెరవేర్చలేదు. కౌలు రైతులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయం నందు మండల తాసిల్దార్ కృష్ణ ప్రసాద్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే భూమిలేని కౌలు రైతులకు పెట్టుబడి సహాయం ఒకే విడత 20వేలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు కార్యదర్శి పి.నాగరాజ్, అధ్యక్షులు వి.వెంకట్ రమణయ్య, అట్లా అనిల్ కుమార్, యడవల్లి రమణయ్య పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వలంటీర్‌కు సన్మానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంగళరావునగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛందంగా సోషల్ సబ్జెక్టు వలంటీర్గా పని చేస్తున్న షేక్ అఫ్రీనపా తిమాను ఎంఈవో-1 టీ.వెంకటేశ్వర్లు మంగళవారం పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గత కొన్నేళ్లుగా స్వచ్ఛంద వలంటీర్గా పని చేస్తూ సోషల్ సబ్జెక్టు బోధించడం అభినందనీయ మన్నారు. స్వచ్ఛందంగా పని చేసే వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు షేక్ హసీనా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కరమైన పిల్లల ద్వారానే ఆరోగ్యకరమైన దేశం నిర్మితమవుతుంది

**ఆరోగ్య కరమైన పిల్లల కోసం ప్రతి తల్లికి పౌష్టికరమైన ఆహారం అందించాలి : కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆరోగ్య కరమైన పిల్లల ద్వారానే




ఆరోగ్య కరమైన దేశం నిర్మితమవుతుందని, ఆరోగ్యకరమైన పిల్లల కోసం ప్రతి తల్లికి పౌష్టికరమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్‌లో జాతీయ పోషకాహార మాసోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీడీ ఐసీడీఎస్ వసంత బాయితో కలసి పిల్లల తల్లులకు ఆరోగ్య పోషకాలపై కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి 2018లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా వివిధ రకాల పోషకాహారం అందించే కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ సెంటర్‌ల ద్వారా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఒక థీమ్ను ఎంచుకుని అన్ని లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో అవగాహన మాసాన్ని నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషకాహార అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు, యుక్త వయసు ఆడపిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు, బాలమృతం, బాలామృతం ప్లస్ లాంటి కార్యక్రమాల అమలు చేస్తున్నామన్నారు. ప్రోటీన్ డెఫిషియన్సీ వల్ల చిన్న పిల్లలలో మెరాస్మస్, క్వాషియార్కర్, థైరాయిడ్ వంటి వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను తమవంతు బాధ్యతగా అందిస్తున్న ఐసిడిఎస్, హెల్త్, ఎడుకేషన్ శాఖలకు అభినందనలు తెలిపారు. ఐసిడిఎస్ పిడి వసంత బాయి మాట్లాడుతూ పోషణ మాసోత్సవం ద్వారా పిల్లలఎదుగుదలకు వారి తల్లులకు ఐసిడిఎస్ ద్వారా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని టాటా ట్రస్ట్, విజయవాహినీట్రస్ట్, హెల్త్, ఎడ్యుకేషన్, స్కిల్‌డెవలప్మెంట్ వారి సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు. బెస్ట్ బేబీస్‌గా ఎంపికైన పిల్లల తల్లులకు బహుమతులను, అలాగే ప్రభుత్వ బాలికలవసతి గృహంలో ఉన్న పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించి గెలిచిన వారికి జిల్లా కలెక్టర్ వారి ద్వారా బహుమతులను అందించారు. అనంతరం ఐసిడిఎస్ శాఖ ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా.శాంతాకుమారి, డిఈఓ కేవిఎన్ కుమార్, టాటా ట్రస్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, విజయ వాహిని ట్రస్ట్ నుండి వీరబాబు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకనాథం, ఐసీడీఎస్ జిల్లా నోడల్ అధికారి వాసంతి, సీడీపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్, ఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బారాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి చట్టం, శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజా భద్రతా చర్యలు మరియు ప్రజా సంక్షేమ అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే పోలీస్ విభాగం చేపడుతున్న ప్రజా సేవలను అభినందిస్తూ, ప్రజలభద్రత కోసం మరింత సమర్థవంతమైన చర్యలు కొనసాగించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్‌ని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే సూళ్లూరుపేట నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. ఎమ్మెల్యే ముఖ్య అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దొరవరిసత్రం మండలం బురదమడుగు గ్రామం వరదలతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముస్లిం సమాజం వినతి మేరకు ఈద్గా స్థలానికి భూమి కేటాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నాయుడుపేట మున్సిపాలిటీ: ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమిని ఎస్ఎఏపి (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్)కు బదిలీ చేయాలన్నారు. పార్టీ కార్యకలాపాల కోసం తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు తగిన స్థలాన్ని కేటాయించే అంశంపై చర్చించారు. యూరియా సరఫరా: రైతులకు యూరియా సమయానికి, సరిపడ మోతాదులో అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కోరారు. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం అన్ని శాఖల సమన్వయంతో చర్యలు కొనసాగించాలని కలెక్టర్‌తో పలు సూచనలు పంచుకున్నారు.





# శ్రీశైలం రజక అన్నదాన సత్రం అభివృద్ధిలో సుబ్బారావు రజక సేవలు అమోఘం

**శ్రీశైలం రజక అన్నదాన సత్రం కమిటీలో ఇద్దరికీ జిల్లా వాసులకు అవకాశం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీశైలంలో రజకుల కోసం ఏర్పాటుచేసిన రజక అన్నదాన



సత్రం అభివృద్ధి చేయడంలో సుబ్బారావు రజక సేవలు అమోఘమని, ఆయనను ఆదర్శంగా తీసుకుని రజకులు ముందుకు వెళ్లాలని రాష్ట్ర రజక జనసేవ సంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య కొనియాడారు. తిరుమల శ్రీవారిదర్శనం అనంతరం తిరుపతికి విచ్చేసిన శ్రీశైలం రజక అన్నదాన సత్రం చైర్మన్‌ను రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం బాబు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాకు చెందిన రజక సంఘాల నేతలు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర రజక జనసేవసంఘం అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రంలో రజకుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన సత్రంను సుబ్బారావు రజక ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన సేవలు రాష్ట్రంలోని రజకులంతా ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సుబ్బారావు బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తూ పదవీ విరమణ అనంతరం గత 12 సంవత్సరాలుగా శ్రీశైలంలోని రజక అన్నదాన సత్రం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్నారని తెలిపా రు. శ్రీశైలంలో పేద రజకులు ఎవరైనా వివాహాలు చేసుకోవడానికి అవసరమైన కళ్యాణ మండపాన్ని సుబ్బారావు నిర్మించారు. రజకుల అన్నదాన సత్రం కమిటీలో అన్ని జిల్లాల నుండి రజకులకు అవకాశం కల్పించారని, వచ్చే నెలలో తిరుపతి జిల్లాకు చెందిన ఇద్దరు రజక సంఘం నేతలకు అవకాశం కల్పిస్తానని సుబ్బారావు రజక హామీ ఇచ్చారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి ఎవరైనా రజకులు శ్రీశైలంకు వెళితే వారికి కావలసిన రూములు, అన్నదాన సత్రం అందుబాటులో ఉంటాయన్నారు. 100 రూములు అందుబాటులో ఉంటాయని, అక్కడ గదులను అద్దెకు తీసుకున్న రజక భక్తులకు రెండు పూటలా భోజనం ఉచితంగా వితరణ చేయబడునన్నారు. ఈ కార్యక్రమంలో రజకకార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరాటేచంద్ర, టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి చెంబకూరు రాజయ్య, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మునస్వామి శ్రీవెంకటేశ్వర నాటక కళాపరిషత్ మెంబర్ కొత్తపల్లి మునిరత్నం మల్లెల నాగరాజు, శంకర, అశోక్, సుధాకర్, మల్లెముగల ఉమాపతి వెంకటముని చాముండేశ్వరి పలువురు రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి సిద్ధార్థలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గొల్లపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమాన్ని మంగళవారం సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులు కార్యక్రమాలను ఛాలెంజింగ్‌గా తీసుకొని ముందుకు వెళ్లడం ద్వారా విద్యార్థుల్లో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తద్వారా వారిలో నూతన ఉత్తేజం కలుగుతుందన్నారు. అనంతరం ఏఐసిటిఈ వారు ఆన్లైన్ ద్వారా ప్రాబ్లం స్టేట్మెంట్స్, సాల్వింగ్, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని ఉపయోగపడే తగు ప్రతిభను కనబరిచిన విద్యార్థులను గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల సెక్రటరీ వై ఆనంద రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కడ పీడీ

**సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశం**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

**24 గంటలు రోగులకు వైద్య సేవలు అందేవిధంగా పటిష్ట చర్యలు**

సూర్య ఎఫెక్ట్

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండల ఆరోగ్య కేంద్రంపై సోమవారం నాడు వెలువడిన సూర్య కథనానికి స్పందించిన కుప్పం కడ పిడి వికాస్ మరమ్మత్ వెంటనే గుడుపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించారు. కొత్తగా సిబ్బందిని నియమిస్తూ ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన కుప్పం స్పెషల్ ఆఫీసర్ వికాస్ మరమత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నియోజకవర్గం లో ప్రజలకు అన్ని రకాల సేవలను అందించాలని ప్రజలకు ఎక్కడ కూడా వైద్యసదుపాయాలకు ఇబ్బంది కలగకుండా గ్రామస్థాయిలో కూడా వైద్యులు ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని, ఆహారపు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించాలని ప్రతి ఒక్కటి వారికి చేరే విధంగా చూసుకోవలసిన బాధ్యత ప్రతిఒక్కరి పైన ఉంటుందన్నారు కాబట్టి ప్రతి ఒక్కరు శ్రద్ధగా వారి వారి పనులు చేయాలన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని కాబట్టి ప్రతి ప్రభుత్వఉద్యోగి కూడా ఈ విషయా న్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ప్రజలు అందుబాటులో ఉండి వారికి సేవలు అందించా లన్నారు. ఇకపై ఎటువంటి ఇబ్బందులురాకుండా ఆరోగ్యకేంద్రానికి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి 24 గంటలు ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన అక్కడున్న ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏవిధమైన వైద్యసౌకర్యాలు అందుతున్నాయని అడిగి తెలుసుకుని ఇక్కడ ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉన్న మండల ప్రజాప్రతినిధులకు వెంటనే తెలియపరిస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలు ప్రతి ఒక్కరు ఉపయోగంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల ప్రజాప్రతినిధులు కుప్పం మార్కెట్‌కమిటీ చైర్మన్ జి.ఏం.రాజు, మండల మాజీ అధ్యక్షులు, రాష్ట్ర వాల్మీకిసంఘ డైరెక్టర్ బాబునాయుడు, అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, హేమాంబర్ గౌడ్, డిప్యూటీ డిఎంహెచ్వో డా.గంగాదేవిలు పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి సంబంధించిన పుస్తకావిష్కరణ




వెంకటాచలం, మేజర్‌న్యూస్ : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) పరిపాలన భవనంలో 'పర్యాటకం: సుస్థిర జీవనోపాధి దిశగా సృజనాత్మక మార్గాలు గ్రామీణ వృత్తుల వైవిధ్యీకరణ అనే పుస్తకాన్ని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యాటక రంగం గ్రామీణ సమాజాల ఆర్థిక స్థిరత్వానికి కొత్త మార్గాలను సృష్టిస్తోందని పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో పర్యాటక రంగం కీలకమైందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటకం అభివృద్ధి చెందితే స్థానిక వృత్తులు, కళలు, సాంప్రదాయ ఆచారాలు పునరుజ్జీవి స్తాయి. ఈ పుస్తకం గ్రామీణ పర్యాటకాన్ని సుస్థిర జీవనోపాధి తో అనుసంధానించే విలువైన మార్గదర్శకంగా నిలుస్తుంది, అని ఆచార్య అల్లం శ్రీనివాసరావు తెలిపారు. పుస్తక రచయిత డాక్టర్ మైలపల్లి త్యాగరాజు మాట్లాడుతూ.. గ్రామీణ సమాజాల్లో ఉపాధి వైవిధ్యానికి పర్యాటకం ఎలా దోహదప డగలదో ఈ గ్రంథంలో విశ్లేషించాం. సుస్థిర పర్యాటక పద్ధతులు భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు అత్యంత అవసరం, అని వివరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, పర్యాటక విభాగాధిపతి డాక్టర్ పి.సుజాత, ఆచార్య కేవీఎస్ఎన్. జవహర్ బాబు, డాక్టర్ కోట నీలా మణికంఠ, ఎం.విక్రమ్ కుమార్ తదితర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పర్యాటక విభాగానికి చెందిన అధ్యాపకులు సమన్వయం చేశారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు రచయితను అభినందిస్తూ, ఇలాంటి పరిశోధనా గ్రంథాలు విద్యా వాతావరణాన్ని మరింత సమృద్ధిగా చేస్తా యి. విద్యార్థులు పరిశోధనతో పాటు సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త ఆలోచ నలు తీసుకురావాలి,అని ప్రోత్సహించారు.

# 'విజ్ఞాన్' లో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



పొదలకూరు, మేజర్‌న్యూస్ : పటిష్ఠ భారత్ నిర్మాణానికి కృషి చేస్తామని దేశ ప్రజలంతా ప్రతిజ్ఞ చేయాలని పొదలకూరు పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు మస్తాన్ బాబు, పొదలకూరు ఎస్.ఐ హనీఫ్ అన్నారు. మంగళవారం భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ (న్యూఢిల్లీ) సౌజన్యంతో అమ్మ మహిళా సేవా సమాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్ఞాన్ కాలేజీలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లిఖార్జున్ నాయుడు, రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు అమర్తలూరు. చెంచయ్య, ఆకులూరు విజయ్, టీడీపీ నాయకులు అలుపూరు శ్రీనివా సులు, పెంచల నాయుడు పాల్గొన్నారు. ముందు గా భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ అంబేద్కర్, చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజ్యాంగ పీఠికను సామూహికంగా చదివించారు. రాజ్యాం గ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం చేశారు. అనంత రం జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని పొదల కూరులో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు, సహకరించిన నాయకులకు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. రాజ్యాంగం ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పిస్తూ జాతీయ ఐక్యత, దేశ సమగ్రతకు పెద్దపీ వేస్తోందన్నారు. దేశ అభివృద్ధిలో రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని స్మరించుకుంటూ ఈ వేడుకలను రెండేళ్ళ పాటు జరుపుకోవాలని ప్రజ లకు పిలుపునిచ్చారు. రాజ్యాంగం అంటే కేవలం వేదికలపై ప్రదర్శించే పుస్తకం కాదని, అందు లోని విషయాలను పూర్తి భక్తితో పాటించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం కేవలం పార్లమెంటులో మాత్రమే జరుపుకునే సెలబ్రేషన్స్ కాదని, దేశం మొత్తం జరుపుకోవాల్సిన పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ మహిళా సేవా సమాజ్ ప్రెసిడెంట్ సుమతి, సెక్రటరీ అహ్మద్, ప్రిన్సిపాల్ ఏ.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్స్ సీ.హెచ్.కృష్ణ, ఏ.చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయే తర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన సామజిక ప్రజా వేదిక




వింజమూరు, మేజర్‌న్యూస్ : స్థానికమండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం ప్రజావేదికలో పలు పంచాయతీల్లో పథకంలో జరిగిన పలు అవకతవకలను గుర్తించి డ్వామా పీడీ గంగాభవాని 12 లక్షల 90 రూపాయలు రికవరీకి ఆదేశించారు. మండలంలోని 12 పంచాయతీల్లో 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి 31 వరకు, జరిగిన 12.72 కోట్లు పనులకు సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించి. ఆయా పంచాయతీ పరిధిలోని నివేదికలను అందించారు. పంచాయతీలో చేసిన పనులలో జరిగిన అవతవకలను ప్రజా వేదిక దృష్టికి తీసుకువచ్చారు. కొలతలలో తేడాలు ఉన్నాయని అలాగే రవాణా భత్యం నిబంధనలకు విరుద్ధంగా చెల్లించారని మస్టర్లలో పనికి రాని వారి పేర్లను వేశారని గుర్తించారు. ఏ కిస్టిపురం 58922, బుక్కాపురం 9096, చాకలి కొండ 40667, గుండెమడకల 11809, జనార్ధనపురం 130174, కాటేపల్లి 160432, నల్లగొండ 82640,నందిగుంట 330427, రాగిపాడు 132024, శంఖవరం 500, ఊటుకూరు 286436,వింజమూరు 53500, రికవరీకి ఆదేశించారు ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారిని విజయలక్ష్మి ఏపీడీ మృదుల సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సురేష్, సోషల్ ఆడిట్ ప్రోగ్రాం మేనేజర్ ఈశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్ల యాదవ్, పిఆర్ఏఈ తిరుమలయ్య ఎన్ఆర్ఈజీఎస్ఎస్ ఆర్‌పి తిరుమలేష్, ఏపీవో శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు ఎఫ్ఎలో తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కాత్యాయని వ్రతం



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు దుర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం (అష్టమి) కాత్యాయని వ్రతము అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకాలతో విశేష పూజలు, మంగళవారం మధ్యాహ్నం రాహుకాల దీపాలు, పూలంగి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, అర్చకులు సిబ్బంది సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

# వింజమూరు వాసిస్రవంతికి డాక్టరేట్



వింజమూరు, మేజర్‌న్యూస్ : వింజమూరు ఎర్రబెల్లి పాలెంలోని గోదల దశరమిరెడ్డి పద్మావతి దంపతుల కుమార్తె గోదల స్రవంతికి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో సైబర్ సెక్యూరిటీ అనే అంశం మీద డాక్టరేట్ పట్టా పొందారు. మోహన్ బాబు యూనివర్సిటీ డాక్టర్ ఎం.సునీల్ కుమార్ నుండి డాక్టర్ అవార్డును ప్రధానం చేశారు స్రవంతి భర్త మధుసూదన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి వాసు రెడ్డి గోపాల్ రెడ్డి మద్దూరు గోపాల్ రెడ్డి మిదదల రాజారెడ్డి గణపం పెద్ద మాలకొండ రెడ్డి, గ్రామ పెద్దలు అభినందన తెలియజేశారు ఈమె ఈ డాక్టరేట్ పట్టా పొన్నెందుకు భర్త ప్రోత్సాహం ఎంతో ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# వైద్యుల సమ్మెకు వైద్య సిబ్బంది సంఘీభావం



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : తమ డిమాండ్లు పరిష్కరించాలని వైద్యులు గత కొన్ని రోజులుగా చేస్తున్న సమ్మెకు స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి వైద్యఆరోగ్య సిబ్బంది సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వైద్యుల సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోజుల తరబడి వైద్యులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని వైద్యుల సమస్యలు పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్యసేవలందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో శివక మారి, హెచ్ ఎన్.వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు భోగ్యం వెంకటేశ్వర్లు, చెన్నయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్ హాల్‌ను సీజ్ చేసిన అధికారులు



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరంలోని కోటమిట్ట ప్రాంతంలో అనధికారిక ఎంఐ హెచ్ఎం ఫంక్షన్ హాల్‌ను హైకోర్టు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ వై. నందన్ ఉత్తర్వుల మేరకు టౌన్ ప్లానింగ్, రెవిన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, ఇన్‌చార్జ్ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.